


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మంగళవారం 01 జులై 2025 పేజీలు 05

# ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్


## ప్రతి ప్రజావాణి దరఖాస్తును

### క్షుణ్ణంగా పరిశీలించి త్వరగా పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా సంబంధిత అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణలతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మంచిర్యాల మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలో నియమ, నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న వారిని ఓటర్ల జాబితా నుండి తొలగించాలని కోరుతూ సంఘ సభ్యులు. గుమ్ముల లింగయ్య దరఖాస్తు అందజేశారు. కోటపల్లి మండలం సర్వాయిపేట గ్రామానికి చెందిన దుర్గం బాపు తమ తాతల నుండి వారసత్వంగా వస్తున్న భూమి గ్రామ శివారులో ఉందని, భూభారతి రికార్డులలో ఇతరుల పేర్లు వస్తున్నాయని, ఈ విషయమై విచారించి తమకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ( మిగితా...2లో )

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**



**ఆసిఫాబాద్ ప్రతినిది,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావులతో కలిసి అర్జిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. రెబ్బెన మండలం పర్స సంబాలకు చెందిన అదే మాధవ్ తనకు వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ మండలం వై. ఎస్. ఆర్. కాలనీకి చెందిన గౌరోజు శోభ తాను సాగు చేస్తున్న భూమిని ఇతరులు అక్రమంగా ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నందున తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ పట్టణంలోని సందీప్ నగర్ కు చెందిన సోమ శంకర్ తనకు మండలంలోని సామెల శివారులో గల భూమికి నూతన పట్టా పాస్ పుస్తకం జారీ చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. (మిగితా..2లో )

### ప్రజావాణి ఫిర్యాదులపై

## తక్షణ చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**




**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజావాణిలో వచ్చిన ప్రతి ఫిర్యాదుపై తక్షణం స్పందించాలంటూ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో ఆమె స్వయంగా పాల్గొని ప్రజలనుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి వెంటనే పరిష్కార మార్గాలు చేపట్టాలని ఆదేశించారు. వానాకాలం నేపథ్యంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో శానిటేషన్ పనుల్లో నిర్లక్ష్యం జరుగకూడదని స్పష్టం చేశారు. వనమహోత్సవాన్ని విజయవంతం చేయాలంటే అన్ని శాఖలు లక్ష్యంగా నిర్దేశించిన మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు విషయంలో అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల సమస్యలు సకాలంలో పరిష్కరించేందుకు అన్ని శాఖలూ పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆమె పేర్కొన్నారు. అనంతరం జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ (డీట్) గోడ ప్రతిని కలెక్టర్ ఆవిష్కరించారు. డీట్ యాప్ ద్వారా యువత ఉపాధి అవకాశాల సమాచారం పొందవచ్చని, విద్యార్హతలు, నైపుణ్యాలు నమోదు చేసుకుంటే, కంపెనీల నుంచి అవకాశాలు పొందగలుగుతారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీవో రత్న కళ్యాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సి.ఎంఆర్ లక్ష్యాలను

## త్వరగా పూర్తి చేయాలి

**- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డి.ఎస్. చౌహాన్**


2లో

### ప్రజావాణి దరఖాస్తులను

## త్వరగా పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్,జూన్ 30,సూర్య మేజర్ న్యూస్**

కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ట్రైనీ కలెక్టర్ సోనాలి చాబ్రాతో కలిసి దరఖాస్తుదారుల నుండి దరఖాస్తులను సోమవారం స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ మండలాల నుండి వచ్చిన ఫిర్యాదులకు సంబంధించి ఆయా శాఖల వారీగా 98 వచ్చాయని తెలిపారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి అర్జీదారుని సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన ఫిర్యాదుల కౌంటర్ ను ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ ప్రజావాణిలో ఆయా శాఖల జిల్లా అధికారులు, రెవెన్యు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు భాగస్వాములు కావాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**

పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య, జిల్లా సైన్స్ అధికారి, జాతీయ హరితదళం జిల్లా సమన్వయకర్త మధుబాబు లతో కలిసి నేషనల్ స్టూడెంట్ పర్యావరణ్ కాంపిటేషన్-2025 కార్యక్రమం గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా నిర్వహించబడుతున్న నేషనల్ స్టూడెంట్ పర్యావరణ్ కాంపిటేషన్-2025 కార్యక్రమంలో విద్యార్థులను భాగస్వాములను చేసి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ, విద్య మంత్రిత్వ శాఖల సౌజన్యంతో "హరిత జీవన విధానం" నినాదంతో పోటీలు నిర్వహించడం జరుగుతుందని, ఈ క్రమంలో దేశీయ సంప్రదాయాల పునఃరుద్ధరణ కొరకు విద్యార్థులలో పర్యావరణం, వాతావరణంపై అవగాహన, నైపుణ్యాలు పెంపొందించడం జరుగుతుందని, జిల్లాలోని అన్ని విద్యాసంస్థల నుండి విద్యార్థులను ఈ కార్యక్రమంలో పాల్గొనేలా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. హరిత జీవన విధానం నినాదంతో జూలై 1వ తేదీ నుండి ఆగస్టు 21వ తేదీ వరకు పోటీలు నిర్వహించి ఆగస్టు 30వ తేదీన ఫలితాలు ప్రకటించడం జరుగుతుందని, పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు, యువత ఈ పోటీలో ఉత్సాహంగా పాల్గొనాలని తెలిపారు. మొక్కలు నాటడం, చెత్త వేరు చేయడం, నీటి సంరక్షణ వంటి అంశాలలో పోటీలు ఉంటాయని, 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు గ్రూప్-ఎ, 6వ తరగతి నుండి 8వ తరగతి వరకు గ్రూప్-బి, 9వ తరగతి నుండి 12వ తరగతి వరకు గ్రూప్-సి, డిగ్రీ, పి.జి., రీసెర్చ్ గ్రూప్-డ్, ఇతరులు గ్రూప్-ఈలో పాల్గొనేందుకు అర్హులని తెలిపారు. విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనేలా ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలని తెలిపారు.

# పతి ప్రజావాణ దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి త్వరగా పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మొదటి పేజీ తరువాయి...**

జైపూర్ మండలం వేలాల గ్రామానికి చెందిన ప్యాగ స్వామి తనకు గోపాలూర్ గ్రామ శివారులో ఉన్న భూమి జాతీయ రహదారి 163 విస్తరణలో భాగంగా భూసేకరణలో తీసుకొని భూమికి సంబంధించి పరిహారం అందించారని,అందులోని బోర్వెల్, పైప్లైన్ సిస్టమ్, తాటిచెట్ల సంబంధిత నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణం ఎన్.టి.ఆర్. నగర్కు చెందిన చింతల ఎలమ్మ తనకు ఇంటి స్థలం ఉందని, ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేసుకోగా తుది జాబితాలో పేరు ఉందని, ప్రొసిడింగ్స్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. లక్షెట్టిపేట పట్టణంలోని



గోదావరిరోడ్ ప్రాంతానికి చెందిన ఎస్.కె. పరహానా తన భర్త చనిపోయాడని, ఒంటరిగా నా కొడుకును పోషించడం కష్టంగా మారిందని, తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణానికి చెందిన ఎన్.అనసూర్య తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జైపూర్ మండలం రామారావుపేట గ్రామానికి చెందిన జుమ్మిడి రాయమల్లు గ్రామం సింగరేణి తొలగింపులో నిర్వాసితులమైన తాము ఇంటిని కోల్పోతున్నామని, నిర్వాసితుల జాబితాలో తన కూతురు పేరు లేదని, పరిశీలించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 38 దరఖాస్తులు అందాయని, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించేందుకు సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**మొదటి పేజీ తరువాయి...**

ఆసిఫాబాద్ పట్టణం బజార్ వాడికి చెందిన కాంబ్లే నీలాబాయి తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాగజ్ నగర్ మండలం ఈజ్గాం గ్రామానికి చెందిన గోలేటి శ్రీనివాస్ తన కుమారుడికి గురుకుల పాఠశాలలో సీటు ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కౌటాల మండలం కనికి గ్రామానికి చెందిన బర్ల శంకరక్క తన పేరిట ఉన్న పట్టా భూమికి తెలంగాణ పాసుపుస్తకం జారీ చేయాలని కోరుతూ ఆర్జీ సమర్పించారు. జైనూర్ మండలం కొండిబగూడ గ్రామానికి చెందిన సోన్ కాంబ్లే సునీత తాను బి.ఎస్ సి., బి. ఈడి. చదివినానని, తనకు జిల్లాలో తన అర్హతకు తగ్గ ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కెరమెరి మండలం గౌరీ గ్రామానికి చెందిన తాగ్రే రవిత తన భర్తకు ఆరోగ్యం బాగు లేనందున ఆర్థికంగా ఎలాంటి ఆధారం లేదని, తనకు ఏదైనా వసతి గృహంలో ఉపాధి కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వివిధ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

### సి. ఎంఆర్ లక్ష్యాలను

# త్వరగా పూర్తి చేయాలి

## - రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డి.ఎస్. డౌహాన్

**మంచిర్యాల బ్యూరో,సూర్య మేజర్ న్యూస్ :**

రాష్ట్రంలోని జిల్లాల వారిగా కేటాయించిన సి.ఎం.ఆర్. లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డి.ఎస్.చౌహాన్ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ సంచాలకులు ముజామిల్ఖాన్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులతో సి.ఎం.ఆర్. లక్ష్యాల సాధన, రేషన్ కార్డుల జారీ, వచ్చే సీజన్ ధాన్యం కొనుగోలుకు ముందస్తు సన్నాహాలకు సంబంధిత అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఈ సీజన్లో రికార్డు స్థాయిలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో వరిధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, లక్ష్యానికి మించి కొనుగోలు చేయడంతో బాధ్యత బాధ్యత మరింత పెరిగిందని తెలిపారు. ప్రజాపంపిణీ వ్యవస్థలో నౌకధరల దుకాణాల ద్వారా రేషన్కార్డుదారులకు నిర్ణీత సమయంలో జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించిన సన్నబియ్యంను ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో 1 కోటి 7 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సి.ఎం. ఆర్. ప్రక్రియ పూర్తి చేయవలసి ఉందని, నెలకు కనీసం 9 లక్షల మెట్రిక్ టన్నులు డెలివరీ జరిగేలా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. బ్యాంక్ గ్యారంటీలు ఇచ్చిన రైస్ మిల్లులకు వరిధాన్యం కేటాయించాలని తెలిపారు. వచ్చే సీజన్లో వరిధాన్యం కొనుగోలు చేసేందుకు ముందస్తు సన్నాహక ఏర్పాట్లు చేయాలని, ప్యాడీ క్లీనర్లు, ప్యాడీ డ్రయ్యర్స్, టార్పాలిన్లు ఇతర అవసరాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. రైస్ మిల్లర్లు తమ మిల్లుల సామర్థ్యాన్ని పెంపొందించుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. రేషన్కార్డుల కొరకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించేందుకు కార్యచరణ రూపొందించుకొని, తదనుగుణంగా చర్యలు తీసుకోవాలని, దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే రేషన్కార్డులు జారీ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఒకే సభ్యుడు ఉన్న రేషన్కార్డు కొరకు 22 వేల 644 దరఖాస్తులు వచ్చాయని, ఈ దరఖాస్తుల పరిశీలనలో పారదర్శకంగా వ్యవహరించాలని, అర్హులైన వారికి మాత్రమే రేషన్కార్డులు అందించాలని తెలిపారు.

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేయడంతో పాటు జిల్లాలోని రైస్ మిల్లులకు సామర్థ్యానికి అనుగుణంగా లక్ష్యాలు నిర్దేశించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సి.ఎం.ఆర్. లక్ష్యాలను త్వరగా పూర్తి చేసేలా చర్యలు చేపడతామని తెలిపారు. జిల్లాలోని రేషన్కార్డుదారులకు జూన్, జూలై, ఆగస్టు నెలల రేషన్ సన్నబియ్యం ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని, రేషన్కార్డు కొరకు అందిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది విధులలో సమయపాలన పాటించాలి -జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,జూన్ 30, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు, సిబ్బంది విధులలో సమయపాలన పాటించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లాలోని రెబ్బెన మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ



అధికారి సీతారాంతో కలిసి ఆకస్మికంగా సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, ల్యాబ్, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, వైద్య సేవల కొరకు వచ్చే ప్రజలకు సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ప్రజల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న నమూనా ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను హౌసింగ్ పి. డి. వేణుగోపాల్ తో కలిసి పరిశీలించారు. నమూనా ఇందిరమ్మ ఇంటిని త్వరగా పూర్తిచేసి లబ్ధిదారులకు చూపించి ఇదే నమూనాలో ఇంటి నిర్మాణం చేపట్టే విధంగా అవగాహన కల్పించాలని, మండలానికి మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా ప్రారంభించేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుకను ఉచితంగా అందిస్తుందని, త్వరగా గ్రౌండింగ్ చేపట్టాలని తెలిపారు. మండల కేంద్రంలోని రెబ్బెన ఆగ్రో సీడ్స్ ఫర్టిలైజర్ షాపును తనిఖీ చేసి స్టాకు రిజిస్టర్ లను పరిశీలించారు. రైతులకు సాగుకు సరిపడా యూరియా నిల్వలను సీజన్ ను బట్టి అందుబాటులో ఉంచాలని, కొనుగోలు చేసిన రైతులకు రసీదులు జారీ చేయాలని, యూరియా కొరత లేకుండా చూడాలని,అధిక ధరలకు విక్రయించినట్లయితే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు. మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాల ను సందర్శించి వంటశాలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, ఆహారం తయారు చేసే సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని తెలిపారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలను త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని,పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలని తెలిపారు. ఉపాధ్యాయులు, సిబ్బంది విధులలో సమయపాలన పాటించాలని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడుతూ వారికి అందుతున్న సౌకర్యాలు, విద్యాబోధన అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సూర్యప్రకాష్, మండల వ్యవసాయ శాఖ అధికారి, ప్రిన్సిపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలలలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు

## - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**ఆసిఫాబాద్ ప్రతినిధి,జూన్ 30, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని



జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టర్ భవన సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనపై జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కళ్యాణితో కలిసి ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్ళతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో మౌలిక వసతుల కల్పనకు నిధులు మంజూరయ్యాయని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి స్థాయిలో సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ క్రమంలో మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన నివేదికలు రూపొందించాలని, కళాశాలలో ముఖ్యంగా త్రాగునీరు, మూత్రశాలలు, సౌచాలయాలు, గదులలో విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు, భవనాలు, మూత్రశాలల మరమ్మత్తులు, షెడ్డు నిర్మాణం -మరమ్మత్తులు, కుర్చీలు, బెంచీలు, ఇతర ఫర్నిచర్ కొనుగోలు, కిటికీలు, ప్రహరీ గోడ మరమ్మత్తులు, కంప్యూటర్, ప్రింటర్ కొరకు అవసరమైన జాబితాను సిద్ధం చేసి అందించాలని తెలిపారు. కళాశాలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. అనంతరం కళాశాలల వారీగా వసతుల కల్పనపై సమీక్షించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### పిసిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# విద్యార్థులకు బ్యాగులు పంపిణీ

**జన్నారం, జూన్ 30, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలం పొనకల్ పంచాయతీ పరిధిలోగల గాంధీనగర్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు సోమవారం పిసిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బ్యాగులు పంపిణీ చేశారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముడుగు ప్రవీణ్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు బ్యాగులు అందజేయాలనే ఆలోచనతో 30 మంది విద్యార్థులకు ఫౌండేషన్ ద్వారా బ్యాగులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. త్వరలోనే మరికొన్ని పాఠశాలల విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు రాగుల శంకర్, భాస్కర్ గౌడ్, ప్రశాంత్, తిరుపతి, షర్ఫుద్దీన్, పాఠశాల హెడ్మాస్టర్ నగురు సతీష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# గుర్తింపు సంఘంతో 7 వ నిర్మాణాత్మక సమీక్షా సమావేశం

**- కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి**

**- ఏరియా జిఎం దేవేందర్**

**మందమర్రి, జూన్ 30, సూర్య మేజర్ న్యూస్**

మందమర్రి ఏరియాలోని సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఏరియా జిఎం జి దేవేందర్ అన్నారు. సోమవారం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోనీ కాన్ఫరెన్స్ హాల్ లో ఏరియా జిఎం జి దేవేందర్ అధ్యక్షతన గుర్తింపు సంఘం (ఏఐటియుసి) యూనియన్ తో 7వ స్ట్రక్చర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గడిచిన స్ట్రక్చర్ సమావేశంలో జరిగిన పనుల పురోగతిపై చర్చించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను జీఎం దృష్టికి తీసుకువచ్చారు. కార్మికులు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని డిస్పెన్సరీలలో అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని, గనులలో కార్మికుల రక్షణ పరికరాలు లేక ఇబ్బందులు




పడుతున్నారని వెంటనే నాణ్యమైన పనిముట్లను, అందచేయాలని, కార్మికులు ఉండే గృహాలను మరమ్మతులు చేపట్టి నాణ్యమైన విద్యుత్ సౌకర్యం అందించేలా చర్యలు చేపట్టాలని, ఏరియాలోని గనుల్లో కార్మికుల ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. అనంతరం జిఎం జి దేవేందర్ మాట్లాడుతూ గుర్తింపు సంఘం నాయకులు ప్రస్తావించిన సమస్యలను వెంటనే పరిష్కరించి కార్మికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇప్పటి వరకు ఏవిధముగా ఉత్పత్తి లక్ష్య సాధనలో సహకరించారో ఇక ముందు కూడా అలాగే సహకరించాలని వారిని కోరారు. కార్మిక సంఘం నాయకులు కార్మికుల సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కారానికి తగిన కృషి చేస్తానన్నారు. సంస్థ అభివృద్ధిలో ఉత్పత్తి ఉత్పాదకతలో కార్మిక సంఘాల పాత్ర చాలా కీలకమైనదని సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత లోనే కాకుండా ఉద్యోగుల సంక్షేమానికి కూడా ఎక్కువ ప్రదాన్యతను ఇస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఓ టు జిఎం విజయ ప్రసాద్, మందమర్రి ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఏరియా ఇంజనీర్ వెంకటరమణ, వర్క్ షాప్ డివైజియం దూపూసింగ్, డాక్టర్ నాగేశ్వరరావు, ఎస్కే గ్రూప్ ఏజెంట్ ఖాదీర్, ఐఈడి ఎస్ఈ కిరణ్ కుమార్, సివిల్ ఎస్ ఈ రాము, రామకృష్ణాపూర్ బ్రాంచ్ సెక్రటరీ అక్బర్ అలీ, ఏరియా వైస్ ప్రెసిడెంట్ భీమనాదుని సుదర్శన్, సహాయ కార్యదర్శి సోమిశెట్టి రాజేశం, ఏరియా నాయకులు సివి రమణ, సీనియర్ అధికారులు, ఏఐటీయూసీ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# సమ్మె పోస్టర్ ఆవిష్కరించిన జేపీసీ నాయకులు

**శ్రీరాంపూర్, జూన్ 30, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఏరియాలోని జిటి హాస్టల్ భవన్లో జూలై 9వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మె యొక్క పోస్టర్ను సోమవారం జేఏసీ నాయకులు ఆవిష్కరించారు, ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ కేంద్రం లోని బిజేపి ప్రభుత్వం మూడవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని వారు ఆరోపించారు. ముఖ్యంగా దేశం లో బ్రిటీష్ వారి పాలనలో కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి అమలు చేయాలని చూస్తుందని వారు విమర్శించారు. నాలుగు లేబర్ కోడ్ లు ఒక వేళ సింగరేణి లో అమలు చేస్తే, హక్కుల కు భంగం కలిగి, కార్మికుల కు తీరని నష్టం జరుగుతుందని వారు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలనుకుంటున్న కొత్త లేబర్ కోడ్ లను ఉపసంహరించుకోవాలని, బొగ్గు గనుల వేలం ఆపి కోల్ ఇండియా, సింగరేణి సంస్థ కు కేటాయించాలని, ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకం, ప్రైవేటీకరణ విధానాలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ కేంద్ర కార్మిక సంఘాలు, ఫెడరేషన్ లు మార్చి 18 న న్యూఢిల్లీ లో సమావేశమై మే 20 న దేశ వ్యాప్తంగా ఒక రోజు టోకెన్ సమ్మె చేయాలని పిలుపునిచ్చాయని, కాని దేశంలో యథావిధిగా అమలు చేయాలని, నాలుగు కొత్త లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సింగరేణి లో కూడా జూలై 9 న జరిగే దేశ వ్యాప్త సమ్మె ను జయప్రదం చేయాలని




యుద్ధ పరిస్థితుల దృష్ట్యా, దేశ రక్షణ ముఖ్యం కాబట్టి, ఇట్టి సమ్మె ను వాయిదా వేసి, తిరిగి జూలై 9 న దేశ వ్యాప్తంగా సమ్మె చేయాలని పిలుపునివ్వడం జరిగిందని వారు పేర్కొన్నారు. నాలుగు లేబర్ కోడ్ ల అమలు ను ఉపసంహరించుకోవాలని, దేశ వ్యాప్తంగా కార్మిక వర్గం ఆందోళన చేస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం పెడ చెవిన పెడుతుందని వారు విమర్శించారు. కనుక 44 కార్మిక చట్టాలను వారు కార్మిక వర్గాన్ని కోరారు. ఈ సమావేశంలో జేఏసీ సంఘాల నాయకులు ఏఐటీయూసీ ముస్కే సమ్మయ్య, బాజీ సైదా, కిషన్ రావు, చంద్రమోహన్, సిఐటియు నాయకులు చంద్రశేఖర్, వెంగళ శ్రీనివాస్, టి బి జి కే ఎస్ ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి, బండి రమేష్, కిషన్ రెడ్డి, ఇఫ్టు నాయకులు కాంతయ్య, సత్యం, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల పట్టాలు అందజేయాలి

**నస్పూర్, జూన్ 30, సూర్య మేజర్ న్యూస్:**

సింగరేణి స్థలాల్లో శాశ్వత నివాసం ఉంటున్న వారికి ఇళ్ల పట్టాలు అందచేయాలని, బీజేపీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ వెరబెల్లి అన్నారు. నస్పూర్ పట్టణంలో సింగరేణి




స్థలాల్లో శాశ్వత నివాసం ఉంటున్న వారికి, ఇండ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం బాధితులతో కలిసి శ్రీరాంపూర్ సింగరేణి జీఎంకార్యాలయం ఎదుట ధర్నా చేపట్టినారు. ఈ సందర్భంగా రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ, గతంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉండి, అందరికీ ఇండ్ల పట్టాలు ఇవ్వకుండా మోసం చేసింది అని అన్నారు. ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఎన్నికల సమయంలో ప్రతి ఒక్కరికి ఇండ్ల పట్టాలు అందిస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చి 18 నెలలు దాటిన ఇప్పటి వరకు పట్టాలు ఇవ్వలేదు అని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో పేద ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. అర్హులైన పేద ప్రజలకు ఇళ్ల పట్టాలు అందిచే వరకు బీజేపీ పార్టీ పోరాడుతూనే ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్ గౌడ్, సత్రం రమేష్, గాజుల ముఖేష్ గౌడ్, కోరేపు మహేందర్, కట్కూరి సతీష్ కుమార్, పలువురు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాల ఆవరణ పరిసరాలను
# పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**సోన్, జూన్ 30 సూర్య మేజర్ న్యూస్:**

విద్యార్థుల సంక్షేమం, రక్షణ దృష్ట్యా పాఠశాలల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల విద్యాధికారి తోడిశెట్టి పరమేశ్వర్ అన్నారు. సోమవారం మండలంలోని సాకెర తదితర పాఠశాలల్లోనీ



పాఠశాల ఆవరణలను ,పరిసరాలను, టాయిలెట్స్ ను పరిశీలించారు. పాఠశాలలో ఉన్న బండరాల్లను, చెత్త చెదారాన్నీ తీసివేయాలని, ప్రధానోపాధ్యాయులకు ,వీడిసి సభ్యులకు సూచించారు. అనంతరం మొక్కల పెంపకం వల్ల కలిగే లాభాలను వివరించారు. గ్రామంలోని ప్రతి ఒక్కరు గ్రామంలోనూ ,పాఠశాలల్లోనూ పచ్చదనం పరిశుభ్రత కొరకు తమ వంతు ప్రయత్నం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లింగన్న ఉపాధ్యాయులు, వీడిసి సభ్యులు పాల్గొన్నారు.

## డబ్బులు పొదుపు చేసుకోవాలి
# జిఎం ఎం విజయ భాస్కర్ రెడ్డి

**రెబ్బెన, జూన్ 30, సూర్య మేజర్ న్యూస్:**

విశ్రాంత ఉద్యోగులు డబ్బులను జాగ్రత్తగా పొదుపు చేసుకోవాలని బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ విజయభాస్కర్ రెడ్డి అన్నారు




సోమవారం బెల్లంపల్లి ఏరియా జిఎం కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో పదవీ విరమణ పొందుతున్న జనరల్ అసిస్టెంట్ చెల్ల లక్ష్మి ని బెల్లంపల్లి ఏరియా జిఎం విజయ్ భాస్కర్ రెడ్డి ఏరియా అధికారులతో కలిసి సన్మానించారు. ఉద్యోగులు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పదివీ విరమణ పొందుతున్న ఉద్యోగి ఉద్యోగ జీవితం, విధుల నిర్వహణ తీరును వివరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం కె రాజమల్లు, అధికారుల సంఘం నాయకుడు ఉజ్వల్ కుమార్ బెహరా, ఫైనాన్స్ మేనేజర్ ఎం రవికుమార్, డివైపిఎం రాజేశ్వర్ రావు , సీనియర్ పర్సనల్ అధికారి శ్రీనివాస్, సీనియర్ అకౌంట్ అధికారిణి సౌమ్య, జూనియర్ అకౌంట్స్ అధికారివెంకటేశ్వర్లు,ఎఐటియుసి నాయకురాలు శైలజ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు
# మంజూరు పత్రాలు అందజేత

**సోన్, జూన్ 30 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని మాదాపూర్ గ్రామంలో సోమవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు వచ్చినవారు త్వరితగతిన పనులు ప్రారంభించాలని, ఇందిరమ్మ ఇండ్లు ఇండ్ల పనులు ప్రారంభమైతే ప్రభుత్వం నుండి వచ్చే డబ్బులు కూడా త్వర త్వరగా వస్తాయని తెలిపారు. ప్రతి లబ్ధిదారుడు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజనర్సింహారెడ్డి, పంచాయతీ సెక్రెటరీ జయలక్ష్మి, నాయకులు ప్రేమ్ కుమార్, అల్లూరి రాజు రెడ్డి, విశ్వనాథ్, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్లను సకాలంలో పూర్తి చేసుకోవాలి - ఎమ్మెల్యే బొజ్జు పటేల్

**జన్నారం, జూన్ 30, సూర్య మేజర్ న్యూస్ :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేసుకోవాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ స్పష్టం చేశారు. సోమవారం జన్నారం మండల కేంద్రంలో నీటిపారుదల శాఖ కార్యాలయ ఆవరణలో 35.5 లక్షల తో చేపట్టనున్న నీటిపారుదల శాఖ సబ్ డివిజన్ భవన నిర్మాణ పనులకు ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా భూమి పనులను సలాక తో తవ్వి ప్రారంభించారు. అనంతరం ప్రజలతో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన వారంతా త్వరితగతిన పూర్తి చేసుకోవాలని, వెనువెంటనే డబ్బులు చెల్లించడం జరుగుతుందని అన్నారు. సంబంధిత అధికారులు సైతం ఇండ్ల నిర్మాణ



పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. అదేవిధంగా రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తెలంగాణ ప్రభుత్వం ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. వర్షాకాలంలో రైతులు పుష్కలంగా పంటలు పండించుకోవడానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈ ఈ రాథోడ్ విటల్, డి ఈ నరసింహులు, జే ఈ శ్రావణ్, వర్క్ ఇన్స్పెక్టర్ శంకర్, మండల కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు ముజాఫర్ అలీ ఖాన్, మేకల మాణిక్యం, మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, సయ్యద్ ఫసియుల్లా, జిల్లా మండల నాయకులు మిక్కిలినేని రాజశేఖర్, గుర్రం మోహన్ రెడ్డి, ముత్యం సతీష్, మచ్చ శంకరయ్య, మామిడిపల్లి ఇందయ్య, దుమల రమేష్, కంప సుధీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**సిరికొండ జూన్ 30 సూర్య మేజర్ న్యూస్**

సిరికొండ మండల కేంద్రానికి చెందిన బొడ్డు ప్రేమల మంజూరు అయిన రూ.17000 సోన్ పల్లి గ్రామానికి చెందిన యమునజీ మంజూరు అయిన రూ.25,500/- సీఎంఆర్ఎఫ్ చెక్కులను నెరడిగొండ



మండల కేంద్రంలోని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెంటన్న, రోవిదాస్, సూర్యకాంతం, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ

**చింతలమానేపల్లి,జూన్ 30, సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రం, రుద్రాపూర్, కర్జెల్లి గ్రామాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా కంబాల పల్లవి – విలాష్ , చౌదరి మాధవి – వెంకటరమణ, అలాగే మంజూరైన మరికొందరి లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్ల కు ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ కోఆర్డినేటర్ ఉమా మహేష్ సోమవారం భూమి పూజ చేసి మంజూరు పత్రాలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో హౌసింగ్ ఏ ఈ సాహిల్ అహమ్మద్, పంచాయతీ కార్యదర్శులు హసిఫ్ అలి, ఇంగానీ ఇస్తారి, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్, నాయకులు భీంకరి నారాయణ, నీకాడి గణేష్, గందె తిరుపతి, భీమన్న ,అంజన్న, సుధాకర్, కారోబార్ సంజీవ్, సతీష్, శేకర్, వందన, సాలయ్య పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు స్వీకరించిన ఐటిడిఏ ఖుష్బుగుప్తా

**ఉట్నూర్,జూన్ 30, సూర్య మేజర్ న్యూస్ :** ఉట్నూర్ గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ఖుష్బు గుప్తా అధికారులను ఆదేశించారు.సోమవారం ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయ ఛాంబర్లో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల అర్జీలను స్వీకరించారు.ఇంద్రవెల్లి మండలం సమ్మక్క గ్రామానికి చెందిన భీంరావ్ తనకి కిరాణా దుకాణం కొరకు లోన్ మంజూరు కొరకు,నార్నూర్ మండలం గుండాల గ్రామానికి చెందిన ప్రవీణ్ తనకి ల్యాబ్ ఇపించమని , రెబ్బన మండలం ఖాజీగూడ గ్రామానికి చెందిన చంద్రశేఖర్ తనకు టెంట్ హౌస్ మంజూరు చేయమని కోరారు,పింఛన్,ఇందిరమ్మ ఇండ్లు,రైతు భరోసా,స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని ప్రజలు దరఖాస్తులు సమర్పించారు. సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని పివో సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏపిఓ (పీవీటీజీ)మెస్రంమనోహర్,డిడి అంబాజీరావు,పి ఎచ్ ఓ సందీప్ కుమార్,ఏ డి ఎం&ఎచ్ ఓ కుడిమేత మనోహర్, ఏఓ దామోదర స్వామి మనోహర్,మేనేజర్ శ్యామల, డిపిఓ ప్రవీణ్, జేడీఎం నాగభూషణం,అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియల్లో పాల్గొన్న ఆత్రం సుగుణక్క

**ఉట్నూర్ (నార్నూర్ ) జూన్ 30,సూర్య మేజర్ న్యూస్:** నార్నూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో పున్నం జాదవ్ సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క వారి నివాసానికి వెళ్లి పార్తివదేహానికి నివాళులర్పించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలిపారు.పున్నం జాదవ్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నార్నూర్ మండల అధ్యక్షులు లోకండే దేవరావ్,ఎస్ టి సెల్ రాష్ట్ర కన్వీనర్ సునీల్ జాదవ్,గేడం గోపీచంద్,జబ్బర్ షైక్,పరమేశ్వర్,రవీందర్ యావరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కాలువల మరమ్మత్తునకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

**కడెం,జూన్ 30,సూర్యమేజర్ న్యూస్:** రైతాంగానికి సాగునీటి సమస్య ఉండకుండా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ అన్నారు. సోమవారం కడెం మండల కేంద్రంలోని ఎడమ కాలువకు 39లక్షలతో 16కిలోమీటర్ల వరకు మరమ్మత్తుల పనులకు, అలాగే సదర్మాట్ కాలువకు 34.50లక్షలతో 21కిలోమీటర్ల వరకు మరమ్మత్తుల పనులకు ఎమ్మెల్యే బొజ్జు పటేల్ భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతంగానికి సాగునీటిని అందించడానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కాలువల మరమ్మత్తులు చేపడుతున్నామన్నారు. ప్రభుత్వం రైతు అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని తెలిపారు. లింగాపూర్ వద్ద కూలిన సదర్మాట్ గోడను వెంటనే మరమ్మతులు చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.అనంతరం ఇటీవలే చనిపోయిన పలు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి పలువురికి ఆర్థిక సహాయం చేశారు. అధైర్య పడకండి అండగా ఉంటానని ఎమ్మెల్యే బరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ విటల్ రాథోడ్, ఎంపిడిఓ అరుణ,మండల అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గురుకులంలో స్కూల్ కౌన్సిల్ ఎన్నికల నిర్వహణ

**బెల్లంపల్లి, జూన్ 30, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ కాసిపేట గురుకుల పాఠశాల, కళాశాలలో స్టూడెంట్స్ అకాడమిక్ యాక్టివిటీలో భాగంగా సోమవారం రోజున స్కూల్ కౌన్సిల్ ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఊటూరి సంతోష్ కుమార్ మాట్లాడుతూ కెప్టెన్ ,వైస్ కెప్టెన్ ఎన్నిక కొరకు ప్రజా పద్ధతిలో ఎన్నికలు నిర్వహణ కోసం విద్యార్థులు ఎవరికైతే ఆసక్తి కలిగి ఉన్నారో ఆ విద్యార్థులు నామినేషన్ వేసి పోటీ చేస్తున్నారని అన్నారు. నామినేషన్ చేసిన ప్రతి విద్యార్థి తమ యొక్క హామీలను పాఠశాల కళాశాలలో వనరులను సమర్థవంతంగా ఎలా వినియోగించుకోవాలో బోధన మరియు బోధనేతర విషయాలలో ఎలా ఉండాలో ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విద్యార్థులకు వివరించారు. ఈ స్కూల్ ఎన్నికలలో కెప్టెన్ నలుగురు వైస్ కెప్టెన్ నలుగురు పోటీ చేశారు. వారికి తగిన చిహ్నాలను కేటాయించడం జరిగినది. రిటర్నింగ్ ఆఫీసర్ నామినేషన్ స్వీకరణ ,తిరస్కరణ చేశారు. ఎన్నికల నిర్వహణ కోసం ప్రిసైడింగ్ ఆఫీసర్, పోలింగ్ ఆఫీసర్ , పోలింగ్ బూత్ ఏజెంట్లను, మరియు మైక్రో అబ్జర్వర్లను ఏర్పాటు చేశారు. ఓటింగ్ వేసిన విద్యార్థులకు చూపుడువేలు పైన సిరా గుర్తును వేశారు. పాఠశాలలోని విద్యార్థులు తమ యొక్క ఓటు హక్కును వంద శాతం వినియోగించుకున్నారు. ఈ విధంగా విద్యార్థులు సక్రమంగా ఓటు వేసే విధంగా విధులు నిర్వహించారు. విద్యార్థులు ఏజెంట్లుగా ఉండి బ్యాలెట్ పత్రాలను చక్కగా జాగ్రత్త పరిచారు. ఈ పోలింగ్ లో భాగంగా శ్రీ టౌన్ తాళ్ల గురజాల ఎస్సై రమేష్, ఏఎస్ఐ అలీ విచ్చేసి ఓటింగ్ సరళిని విద్యార్థులకు చూసి తగిన సూచనలను అందజేశారు. విద్యార్థులు ప్రజాస్వామిక పద్ధతిలో నిర్వహించిన విధానానికి ఎస్సై, ఎ ఎస్ ఐ అభినందించారు. అనంతరం ఓట్లను లెక్కించారు. దానిలో గెలిచిన కెప్టెను, వైస్ కెప్టెన్ ను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు రమేష్,పి.నరేందర్, ఎ.శైలజ, ఎల్. శ్రీనివాస్, ఎస్. మంజుల, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రాజెక్ట్ సరే .. ప్రాజెక్ట్ పై రోడ్డు పరిస్థితి !

**కడెం జూన్ 30,సూర్యమేజర్ న్యూస్:** కడెం మండలంలోని కడెం ప్రాజెక్టు వద్దకు ప్రతిరోజు అధిక సంఖ్యలో ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, హైదరాబాద్ తదితర ప్రాంతాల నుండి పర్యాటకులు వస్తుంటారు. వర్షాకాలం ప్రారంభం అవటంతో ప్రాజెక్టు చుట్టుపక్కల చెట్లు పచ్చగా అవ్వడంతో పర్యాటకులకు మరో ఊటీలా తలపిస్తున్నట్లు ఎంతో ఆనందంగా ప్రాజెక్ట్ ను సందర్శించి , కవ్వాల్ అడవుల్లో పర్యటించి వెళుతున్నారు. అయితే ప్రాజెక్టు నుండి గేట్ల వరకు



వెళ్లాలంటే పర్యాటకులకు చాలా ఇబ్బందికరంగా ఉంది అంటున్నారు. ప్రాజెక్టుపైన రోడ్డు గుంతలు పడి సంవత్సరాలు గడుస్తున్న, అధికారులు , నాయకులు గుంతల పైనుండే ప్రాజెక్టు వరకు వెళుతున్నారు కానీ ఆ గుంతలకు తాత్కాలిక మరమ్మతులు గాని, సీసీ రోడ్డు నిర్మాణం కానీ చేపట్టడం లేదు అని అంటున్నారు. ఇకనైనా అధికారులు, నాయకులు స్పందించి ప్రాజెక్టు పైన తాత్కాలిక మరమ్మతులు లేదా సిసి రోడ్ నిర్మాణం చేపట్టి ప్రాజెక్టు సందర్శనకు వచ్చే పర్యాటకులకు ఇబ్బందులు లేకుండా చూడాలని పర్యాటకులు కోరుతున్నారు.

## క్రీడాకారులు క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

**బెల్లంపల్లి, జూన్ 30, సూర్య మేజర్ న్యూస్:**

క్రీడాకారులు క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకొని ముందుకు సాగాలని ప్రముఖ వైద్యులు జగదీష్ నాయుడు అన్నారు. బెల్లంపల్లిలోని శ్రీ మురళి మెమోరియల్ క్రికెట్ అకాడమీలో మంచిర్యాల జిల్లా అండర్16, అండర్ 19 క్రికెట్ ఎంపిక పోటీలు జరిగాయి. ఈ ఎంపిక పోటీలను అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జగదీష్ నాయుడు మాట్లాడుతూ క్రీడాకారులు ఆటలతో పాటు చదువులో కూడా ముందుండాలని కోరారు. జిల్లా నలుమూలల నుండి 100 మంది క్రీడాకారులు ఈ ఎంపిక పోటీలకు హాజరయ్యారని, వీరికి ప్రముఖ న్యాయవాది నల్లల సంగీత భోజన సదుపాయం కల్పించారు. న్యాయవాది సంగీత తో పాటు తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ మంచిర్యాల జిల్లా ఇన్చార్జ్ నర్సింగ్, అల్లం వెంకటేశ్వర్లు, కోచ్ లు జాడి శేఖర్ గౌతమ్ ఒకేషనల్ ప్రిన్సిపాల్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు. ఎంపికైన క్రీడాకారులు నిర్మల్, ఆదిలాబాద్,ఆర్మూర్, నిజామాబాద్, బెల్లంపల్లి లో జరిగే టోర్నమెంట్లలో పాల్గొంటారని జిల్లా కోఆర్డినేటర్ అల్లం వెంకటేశ్వర్లు తెలిపారు. వీరికి బెల్లంపల్లిలో నాలుగు రోజులపాటు క్యాంపు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

## ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి.. - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.

**ఆదిలాబాద్, జూన్ 30సూర్య మేజర్ న్యూస్ :**

ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు.సోమవారం పదవీ విరమణ పొందిన బేల ఏ ఎస్సైఎం లింగన్న ను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పోలీసు కార్యాలయంలో పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా శాలువా పూలమాలతో సత్కరించి బహుమతి ప్రధానం చేసి మిఠాయి తినిపించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 1985 బ్యాచ్ లో పోలీసు కానిస్టేబుల్ గా పోలీసు వ్యవస్థలోకి అడుగుపెట్టి 2012లో హెడ్ కానిస్టేబుల్ గా 2016లో ఏ ఎస్సైగా పదోన్నతి పొంది జిల్లా పోలీసు ఉన్నతాధికారులచే పలు అవార్డులను రివార్డులను అందుకొని సర్వీస్ నందు ఎలాంటి రిమార్కులు లేకుండా సక్రమంగా విధులు నిర్వహించారని అన్నారు. ఈ కార్యక్రమంలో జైనథ్ సిఐ డి సాయినాథ్, సీసీ కొండరాజు, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పదవీ విరమణ పొందిన ఎస్ఐ కి జిల్లా ఎస్పీ జానకి షర్మిల చేతుల మీదుగా సన్మానం

**నిర్మల్ , జూన్ 30, సూర్య మేజర్ న్యూస్.**

జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం బైంసా టౌన్ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న యండి.గౌస్ పదవి విరమణ సందర్భంగా డా: జి.జానకి షర్మిల వారిని సన్మానించారు.పోలీసు శాఖలో సుదీర్ఘకాలం



పాటు అంకిత భావం తో పని చేసి అహర్నిశలు శ్రమించి, సేవలు అందించి, పదవి విరమణ చేయడం అభినందనీయ మన్నారు.వారి అశేష జీవితం కుటుంబ సభ్యులతో సంతోషంగా,ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా: జి.జానకి షర్మిల తో పాటు అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి (అడ్మిన్), నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన ఐపిఎస్, ఏవో యూనస్ అలీ, ఆర్ ఐ లు రామ్ నిరంజన్ రావ్, శేఖర్, రమేష్, రామకృష్ణ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్తు సమస్యలు పరిష్కరిస్తాం:ఎస్ఈ

**కాగజ్నగర్, జూన్ 30, సూర్య మేజర్ న్యూస్:**

విద్యుత్ వినియోగదారులకు రైతులకు మెరుగైన, నాణ్యమైన సేవలు అందిస్తున్నామని , ఎటువంటి విద్యుత్ సమస్యల కైనా 1912



టోల్ ఫ్రీ నంబర్ ద్వారా సేవలు పొందాలని కోరారు . కాగజ్ నగర్ సబ్ స్టేషన్ కు వచ్చిన రైతులతో సూపెరింటెండింగ్ ఇంజనీర్ ఆర్ శేష రావు మాట్లాడుతూ ..... ఎటువంటి విద్యుత్ సమస్యలు ఉన్న మా దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. ఒక వేళా గాలి దుమారాల, భారీ వర్షాల వలన విద్యుత్ అంతరాయం ఏర్పడితే సిబ్బంది నిబ్బద్ధత్తో పనిచేస్తు యుద్ధప్రాతిపదికన పున్నరుద్ధరణ పనులు చేస్తున్నారని పేర్కొన్నారు. ఆహర్నిశలు పని చేస్తున్నామని ఈ సందర్భాంగా వివరించారు.

## కలెక్టర్ కు వినతిపత్రం అందించిన పుస్పూర్ గ్రామస్తులు

**లోకేశ్వరం,జూన్ 30,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని పుస్పూర్ గ్రామానికి చెందిన ఎస్సీ కులస్తులు సోమవారం ప్రజావాణిలో నిర్మల్ జిల్లా కలెక్టర్



కు వినతి పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ గ్రామానికి స్థానిక సంస్థల ఎన్నికలలో ఎస్సీ రిజర్వేషన్ కేటాయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కన్నాం శంకర్,సభ్యులు బండి రాజు,బండి సాయి,పిల్లికర్ నవీన్,బండి చిన్న సాయి,బొర్రామహేష్,బండి పెద్ద సాయి,బండి లక్ష్మణ్,మెత్రి రాజు,బండి లకేష్,బండి శ్రావణ తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### - ఎమ్మెల్సీ దండే విటల్



**కౌటాల , సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని గురుడుపేట్,తలోడి గ్రామపంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గంగరాం సోమవారం ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ చేశారు, ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోటేష్, హౌసింగ్ ఏఈ.బద్రోద్దీన్ ,ఎంపీఓ మహేందర్ సెక్రెటరీలు, సిడాం భీమ్రావు ,మేకల చంద్రశేఖర్, మేకల చిన్నమల్లు ,మాజీ సర్పంచ్ బ్రహ్మయ్య, లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతులను మోసం చేసి అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు

### - జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్

**కాగజ్నగర్,జూన్ 30,సూర్య మేజర్ న్యూస్:**

రైతులకు ఎరువులు, విత్తనాలు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్ అన్నారు. సోమవారం జిల్లాలోని సిర్పూర్ నియోజకవర్గంలోని పెంచికల్ పేట మండల కేంద్రంలోని కృష్ణ, వెంకట సాయి విత్తనాలు, ఎరుగుల దుకాణాలలో కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా తో కలిసి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి ఫర్టిలైజర్ దుకాణాలలో ఎరువులు, విత్తనాల స్టాకు, రిజిస్టర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదరపు కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వ గుర్తింపు కలిగిన ఎరువులు, విత్తనాలు నిర్దేశించిన ధరలకు మాత్రమే విక్రయించాలని, అధిక ధరలు తీసుకొని అమ్మితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. దుకాణం ముందు స్టాకు నిల్వ, ధరల పట్టిక వివరాలు తప్పనిసరిగా ప్రదర్శించాలని, ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారం



యూరియా, డి.ఎ.పి., ఇతర మందులు, విత్తనాలను మాత్రమే విక్రయించాలని తెలిపారు. జిల్లాలో వ్యవసాయ సాగుకు అవసరమైన యూరియా, డి.ఎ.పి. కొరత లేకుండా వ్యవసాయ శాఖ అధికారులు పర్యవేక్షించాలని, రైతుల వద్ద నుండి ఫిర్యాదు వస్తే తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని తెలిపారు. నకిలీ/ నిషేధిత విత్తనాలు, ఎరువుల విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. దుకాణాల నుండి ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసిన రైతులను చరవాణి ద్వారా సంప్రదించి కొనుగోలు ధరల వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ డివిజన్ వ్యవసాయ సంచాలకులు మనోహర్, వ్యవసాయ శాఖ అధికారులు, తహసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

## బెదిరింపులకు పాల్పడిన ముగ్గురు విలేకరుల అరెస్టు- రిమాండ్

**నేరడిగొండ జూన్. 30. సూర్య మేజర్ న్యూస్**

బెదిరింపులకు పాల్పడిన ముగ్గురు విలేకరులను అరెస్టు చేసినట్టు సీఐ బండారి రాజు తెలిపారు. పోలీస్ వివరాల ప్రకారం మండలంలోని సుర్జాపూర్ గ్రామ నివాసైన రైతు తగరే కాసాన్ దాస్ అనే రైతు ను బెదిరించి భయపెట్టి ముగ్గురు విలేకరులైన గాజుల దేవేందర్, నవతెలంగాణ రిపోర్టర్, షేక్ ఫసుద్దీన్ ఉద్యమ కెరటం రిపోర్టర్, గాజుల శ్రీకాంత్ ఆంధ్రప్రభ రిపోర్టర్ ముగ్గురు కలిసి బాధితుడు వద్ద 50వేల రూపాయలు అడగడంతో భయపడిన రైతు 30 వేల రూపాయలను ముగ్గురికి అందజేయడం జరిగిందని తెలిపారు. బాధితుడు తాను పండించిన పంటను ప్రభుత్వ స్కూల్ ఆవరణలో ఆరబెట్టుకోవడం గమనించిన విలేకరులు మే 18 వ తారీఖున బాధితులను బెదిరించి నీపై ఫిర్యాదు చేసి కేసులు నమోదు చేస్తామని భయపెట్టడం జరిగిందని తెలిపారు ఈ విషయాన్ని ఎవరికీ తెలియకుండా ఉండటానికి రైతు వద్ద పైసలు తీసుకోవడం జరిగింది అని తెలిపారు. ఈ ముగ్గురు వద్ద నుండి 1800 రూపాయల నగదు స్వాధీనం చేసుకోవడం జరిగిందని పోలీసులు తెలిపారు. ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే ఉపేక్షించడం లేదని పోలీసులు కటిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు ముగ్గురిని రిమాండ్ పంపినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీకాంత్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

### కుబీర్ మార్కెట్ చైర్మన్ గోనె కళ్యాణ్ ను సన్మానించిన

## కుబీర్ ఉపాధ్యాయులు గోరేకర్ శంకర్

**కుబీర్,జూన్ 30,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కుబీర్ కుబీర్ మండలానికి కుబీర్ మార్కెట్ కమిటీ చైర్మన్గా గోనే కళ్యాణ్ పద పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కుబీర్ ఉపాధ్యాయులు గోరేకర్ శంకర్ , సంతోష్ కలిసి శాలువతో సన్మానించారు. అనంతరం గోరేకర్ శంకర్ ఉపాధ్యాయులు మాట్లాడుతూ మన కుబీర్ గ్రామంలో మన మాదిగ సమాజనికి మన వారికి రావడం చాలా గర్వ కారణం మనవారు అందరూ కూడా ఇలాగనే రాజకీయపరంగా పదవుల పరంగా ఎప్పుడు ముందు



ఉండాలని ఆశిస్తున్నాను. మరియు మన కుబీర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా మన కుబీర్ గ్రామానికి కుబీర్ మండలానికి మార్కెట్ కమిటీ చైర్మన్గా మంచి పేరు తేవాలని కోరారు.రైతుల పక్షాన మంచి చేయాలని కోరారు. మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.గోరేఖ శంకర్ ఉపాధ్యాయులతో పాటు కుబీర్ గ్రామానికి చెందిన గోరేకర్ సంతోష్ తదితరులు ఉన్నారు.

## పదవి విరమణ పొందిన అధికారులకు ఘనంగా సన్మానం

**మందమర్రి, జూన్ 30, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి ఏరియాలో సుదీర్ఘకాలంగా సింగరేణి సంస్థలో విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన అధికారులను ఏరియా జిఎం దేవేందర్, ఇతర అధికారులు ఘనంగా సన్మానించారు. జిఎం కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన పదవీ విరమణ వీడ్కోలు కార్యక్రమంలో పదవి విరమణ పొందిన ఇంజనీర్ ఈఅండ్ఎం వెంకట రమణ, జిఎం పిఏ ప్రసాద్, జిఎం కార్యాలయ జూనియర్ అధికారి సముద్రాల బుచ్చయ్యలను ఘనంగా సన్మానించి జ్ఞాపికలను



అందజేశారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా సింగరేణికి సేవలు అందించిన అధికారులు పదవీ విరమణ పొందడం బాధాకరమైనప్పటికీ ప్రతి అధికారికి పదవి విరమణ తప్పదని అన్నారు. పదవి విరమణ పొందిన అధికారులు ఏరియాలో విశేష సేవలు అందించి అధికారుల, కార్మికుల ఆదరాభిమానాలు చూరగొన్నారని వారి సేవలను ఆయన కొనియాడారు. వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో సాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, జిఎం కార్యాలయ పిట్ సెక్రటరీ గీతిక, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### సమస్యలపై పోరాడుతూ

## విద్యారంగాన్ని బలోపేతం చేద్దాం

**నిర్మల్,జూన్ 30,సూర్య మేజర్ న్యూస్**

తపస్ (తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం)నిర్మల్ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్మల్ లోని సంఘ కార్యాలయంలో నిర్వహించారు.ఈ సమావేశంలో భాగంగా రాష్ట్ర కార్యవర్గం ఇచ్చిన పిలుపుమేరకు ప్రభుత్వం ఇచ్చిన హామీలైన పెండింగ్ డిఎ విడుదల,317 స్థానికత సమస్య పరిష్కారం,సిపిఎస్ సమస్య,ఎన్.ఇ.పి రాష్ట్రంలో ప్రవేశపెట్టడం,రిటైర్డ్ ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే అందేలా ప్రభుత్వంపై ఒత్తిడి చేయడం తదితర ప్రముఖ విద్యారంగ సమస్యలపై చర్చ మరియు తీర్మానాలు జరిగాయి. సమస్యలపై పోరాటం చేస్తూ ప్రభుత్వ వైఖరిని ఎండగడుతూ ఇచ్చిన హామీలను పరిక్షికరించేంతవరకు తపస్ ప్రశ్నిస్తూనే ఉంటుందని నాయకులు తెలిపారు. బాధ్యతగల ఉపాధ్యాయులుగా దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడానికి వృత్తి ధర్మంగా విద్యారంగాన్ని బలోపేతం చేయడానికి ఉపాధ్యాయ లోకమంతా కృషి చేయాలని, ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేస్తేనే సమాజంలోని అన్ని వర్గాలకు అభివృద్ధి ఫలాలు అందుతాయని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నిర్మల్ జిల్లా ఇంచార్జ్ శశిరాజ్, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నవీన్ కుమార్, సుదర్శన్, జిల్లా కార్యవర్గ సభ్యులు జిలకరి రాజేశ్వర్, ఆర్ రాజేశ్వర్,వాసుదేవ రెడ్డి,కృష్ణవేణి,అజయ్,అరుణ్,డి.శ్రీనివాస్ లో పాల్గొన్నారు.